**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 24 మార్చి, 2022.

రాజధానిపై హైకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో ఇకనైనా వివాదానికి స్వస్తి పలుకుతారని రాష్ట్ర ప్రజలు ఆశించినదానికి భిన్నంగా నేడు శాసనసభలో ముఖ్యమంత్రి, పాలకపక్షం నేతలు వివాదాన్ని కొనసాగించే రీతిలో వ్యాఖ్యలు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది.

రాజధాని అమరావతి అభివృద్ధికి, వికేంద్రీకరణకు పోటీ పెట్టడం సరికాదు. కోర్టులపట్ల గౌరవం వుందన్న ముఖ్యమంత్రి హైకోర్టు తీర్పును అమలు చేసి వివాదాలకు స్వస్తి చెప్పాలని కోరుతున్నాము. పరిపాలన, శాసన రాజధానిగా అమరావతి కొనసాగించాలి. శాసన, పరిపాలనా రాజధానికి న్యాయ వ్యవస్థకు సంబంధం లేదు. ఆరీత్యా హైకోర్టు కర్నూలులో పెట్టవచ్చున్నది సిపిఐ(యం) అభిప్రాయం.

ఇప్పటికైనా రాజధానిపై న్యాయపరమైన, ఇతర వివాదాలు కొనసాగించకుండా, విభజన చట్ట ప్రకారం కేంద్ర ప్రభుత్వంనుండి నిధులు సాధించే విధంగా ఒత్తిడి తెచ్చి అటు రాజధాని అమరావతి అభివృద్ధికి ఇటు వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాజధానికి భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, కూలీలకు ఇచ్చిన చట్టబద్ధమైన హామీలను నెరవేర్చాల్సిందిగా కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి